క్లుప్తంగా

సచివాలయ కన్వీనర్‌గా గండివలస



కొత్తూరు: గ్రామ సచివాలయ కన్వీనర్‌గా కొత్తూరుకు చెందిన గండివలస ఆనందరావును వైఎస్సార్‌సీపీ నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు ఆదివారం వెల్లడించారు. ఇంతవరకు కన్వీనర్‌గా పనిచేసిన కామక త్రినాథరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆనందరావును ఎమ్మెల్యే రెడ్డి శాంతి సిఫార్సు మేరకు పార్టీ పెద్దలు నియమించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని ఆనందరావు తెలిపారు. పార్టీ పెద్దలకు, ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి



విద్యార్థులకు పెన్నులు అందజేస్తున్న లైబ్రేరియన్

సారవకోట: విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని లైబ్రేరియన్ సాయమ్మ అన్నారు. ఆదివారం స్థానిక మహాత్మాగాంధీ స్మారక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ వారం గ్రంథాలయానికి వచ్చే చిన్నారులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంట్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆదివారం బహుమతులు అందజేశారు. అలాగే విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పరామర్శ..



పసరవానిపేటలో పల్లి రవి సోదరుడు రమేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: మండలంలోని పసరవానిపేట, తొటాడ, బసివలస గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కుటుంబాలను నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆదివారం పరామర్శించారు. పసరవానిపేటలో పల్లి రవి, బసివలసలో అశోక్, తోటాడలో కొంక్యాన అజయ్ మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపీపీ ఆరంగి మురళి, పార్టీ నాయకులు చింతు రామారావు, రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



అక్కరాపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఓ వెంకట్రామన్

హిరమండలం: మండలంలోని అక్కరాపల్లి, తుంగతంపర పోలింగ్ కేంద్రాలను జిల్లా పరిషత్ సీఈఓ, నియోజకవర్గ ఆర్‌ఓ వెంకట్రామన్ ఆదివారం పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాలు శిథిలావస్థలో ఉండటంతో వీటిని అంగన్‌వాడీ కేంద్రాలకు మార్చేందుకు తహసీల్దార్ బి.మురళీమోహన్ పంపిన ప్రతిపాదనలపై ఈ కేంద్రాలను పరిశీలించేందుకు వచ్చినట్లు ఆర్‌ఓ తెలిపారు.

తాగునీటి బోర్లు ఏర్పాటు



శ్మశానం వద్ద ఏర్పాటు చేసిన బోరు

కొత్తూరు: కొత్తూరు గ్రామ పంచాయతీ 14వ వార్డు మెంబర్ దుర్గాసి దేవరాజ్ తన ఉదారత చాటుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో ఉన్న రెండు శ్మశాన వాటికల వద్ద ఆదివారం తన సొంత నిధులతో రెండు బోర్లను తవ్వించారు. ఈ సందర్భంగా దేవరాజును గ్రామస్తులు, స్థానిక నాయకులు అభినందించారు.

తొలిపూజకు వేళాయె..

- వినాయక చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం
- మట్టి విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలని వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా మండపాలు, విగ్రహాలు సిద్ధం చేశారు. ఆదివారం పలుచోట్ల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మార్కెట్లు వినాయక పూజా సామగ్రి కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. – సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: బస్‌స్టేషన్ వద్ద మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ



కొత్తూరు: కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న కొత్తూరు మార్కెట్



సరుబుజ్జిలి: గ్రామాలకు తరలించడానికి సిద్ధం చేసిన వినాయక విగ్రహాలు



హిరమండలం: మార్కెట్లో పూజా సామగ్రిని కొనుగోలు చేస్తున్న దృశ్యం



హిరమండలం: కొనుగోలుదారులతో కిటకిటలాడిన హిరమండలం మార్కెట్



పాతపట్నం: కొనుగోలుదారులతో కిటకిటలాడిన పాతపట్నం ప్రధాన రహదారి



ఆమదాలవలస రూరల్: చీమలవలసలో అమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న దృశ్యం



ఎల్.ఎన్.పేట: భారీ వినాయక విగ్రహాన్ని తీసుకువెళ్తున్న యువకులు



నరసన్నపేట: మండల కేంద్రంలోని మఠం వీధిలో మట్టి విగ్రహం



హిరమండలం: వినాయక విగ్రహాలను మండపాలకు తరలిస్తున్న భక్తులు



నరసన్నపేట: విగ్రహాన్ని తరలిస్తున్న మతలబుపేట గ్రామస్తులు



కొత్తూరు: వినాయక విగ్రహాలను తరలిస్తున్న ఉత్సవ నిర్వాహకులు



ఎల్.ఎన్.పేట: బొర్రంపేట వద్ద సిద్ధం చేసిన వినాయక మండపం



ఎల్.ఎన్.పేట: మండల కేంద్రంలో మండపాన్ని సిద్ధం చేస్తున్న యువకులు

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు



ఇళ్ల పట్టాలు అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం
- స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండలంలోని ఓ.వి.పేట గ్రామానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు ఆమదాలవలసలో స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహం ఉండాలన్నదే తన లక్ష్యమన్నారు. ఓవిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు ఎస్సీ కాలనీకి చెందిన పలువురు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని కోరారన్నారు. గత 30 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇళ్ల పట్టాలు మంజూరుచేయాలని గత ప్రభుత్వాలను కోరినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఆ భూమిని గుర్తించి లబ్ధిదారుల పేరున పట్టాలు తయారుచేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించామన్నారు. గ్రామంలో సుమారు 80 సెంట్ల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని గుర్తించారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రిని ఇప్పటివరకు ఎన్నడూ చూడలేదన్నారు. అట్టడుగు వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. పట్టాలు పొందిన స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు కండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ కరణం కృష్ణంనాయుడు, పార్టీ నాయకులు కర్నేన నాగేశ్వరరావు, గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ బలరాంనాయుడు, సర్పంచ్ మెట్ట అమ్మజమ్మ, వైస్ ఎంపీపీ సూర్యారావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బైక్ యాత్రను జయప్రదం చేయాలి

కొత్తూరు: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉక్కు రక్షణ బైక్ యాత్రను ప్రజలు విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాదరావు కోరారు. బైక్ యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం కొత్తూరులో ఆవిష్కరించారు. ఈ యాత్ర ఆరు జిల్లాల్లో 1200 కిలో మీటర్ల మేర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీని విక్రయించకుండా అడ్డుకునేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉక్కు ఫ్యాక్టరీ నిర్వహణ కోసం రూ.5 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు ఫ్యాక్టరీకి సొంత గణులను కేటాయించాలన్నారు.

నిబంధనలు తప్పనిసరి



పాతపట్నం: మాట్లాడుతున్న సీఐ వినోద్‌బాబు

పాతపట్నం: గ్రామాల్లో వినాయక నిమజ్జనంలో గొడవలు లేకుండా చూసికోవాల్సి బాధ్యత కమిటీ సభ్యులదేనని, నిమజ్జనం రోజు వినాయకుడుని తీసుకువెళ్లే వాహనానికి సబంధిత పత్రాలు, డ్రైవర్‌కు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని పాతపట్నం సీఐ ఎం.వినోద్ బాబు అన్నారు. ఆదివారం సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సర్కిల్ పరిధిలోని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో వినాయక ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు పేరుతో రికార్డుంగ్ డాన్సులు వేస్తే కేసులు నమోదు చేస్తామని, గ్రామాల్లో పోలుసుల నిఘా ఉంటుందన్నారు. నిమజ్జనం రోజు చిన్నారులు, వృద్ధులు, మహిళలను నది వరకు తీసుకువెళ్లద్దని, రాత్రి పది గంటలలోపే నిమజ్జనం చేయాలని, ఈత వచ్చిన వారిని తీసుకునివెళ్లాలన్నారు. విద్యుత్ ఆపరేటర్ తప్పనిసరిగా ఉండాలని, తాగి వాహనం నడిపిన, విద్యుత్ పనులు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. ఊరేగింపులో విగ్రహాలు విద్యుత్ లైన్‌కు తగలకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తే అనుమతులు తీసుకోవాలన్నారు. ఎస్ఐ మహమ్మద్ యాసీన్ పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

పొందూరు: స్థానిక గాంధీనగర్ ఎస్సీ కాలనీలో నూతన గ్రంథాలయాన్ని ఎంఈఓ–2 పట్నాన రాజారావు ఆదివారం ప్రారంభించారు. రేగిడి రామ్మోహన్‌రావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు సొంత ఖర్చులతో గ్రంథాయలాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అన్ని రకాల కాంపిటేటివ్ పరీక్షల పుస్తకాలు, కథల పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచుతామని రామ్మోహనరావు కుమారుడు సతీష్ తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పొందూరు విద్యార్థుల ఎంపిక

పొందూరు: జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌కు పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్‌ఎం వెంకటరావు, పీడీ ఉదయ్ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఫెడరేషన్ పోటీల్లో కబడ్డీలో బి.నవీన్, వై.అప్పలనాయుడు, జస్వంత్ షేక్‌సల్మా, వాలీబాల్‌లో కుమార్‌సాయి, యోగాలో గుణశేఖర్, అథ్లెటిక్స్‌లో దిలీప్, చాందిని, బాడ్మింటన్‌లో గౌతమ్, జగదీష్‌లు ఎంపికయ్యారన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



పాతపట్నం: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: రైల్వేట్రాక్ వద్ద విశ్వకర్మ హోమం చేస్తున్న విశ్వబ్రహ్మణ సేవా సంఘం సభ్యులు



జలుమూరు: ధ్వజారోహణ నిర్వహిస్తున్న భక్తులు

ప్రపంచ సృష్టికర్తగా చేతి వృత్తిలవారికి ఆయుధాలను, వారి విధివిధానాలను అందించిన వ్యక్తి విశ్వకర్మ అని పలువురు వక్తలు అన్నారు. విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మను ఆహార ప్రదాతగా వర్ణించారు. విశ్వకర్మ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సారవకోట: చీడిపూడిలో విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ విగ్రహానికి తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు



జలుమూరు: పూజలు అందుకుంటున్న విశ్వకర్మ స్వామివారు



ఆమదాలవలస: రైల్వేస్టేషన్ సమీపంలో విశ్వకర్మ విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు



హిరమండలం: విశ్వకర్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మెట్టూరు బిట్–2లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలను అందజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే పరిష్కారం చూపించారు. సంక్షేమ పథకాలను గ్రామ సచివాలయాల ద్వారా అర్హులకు అందించడం జరుగుతుందన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీ సభ్యులకు లంచాలు ఇస్తే తప్ప.. పథకాలు మంజూరు చేసేవారు కాదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో సచివాలయాల పరిధిలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. అమ్మఒడి, నాడు–నేడు, కాపునేస్తం, విద్యా దీవెన, వసతి దీవెన, నవరత్న పథకాలు అర్హులందరికీ అందజేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యర్లంకి ధర్మారావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకులు కుంచాల రత్నాలు, సాదుబాబు, వైకుంఠరావు, గండివలస ఆనందరావు, వనుము లక్ష్మీనారాయణ, ఎం.పూర్ణ, ఆపీస్‌రావు, శంకరరావు, కృష్ణమోహన్, పంకజదాస్, ఎస్.వెంకటరావు, రాజులునాయుడు, బి.తవిటినాయుడు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.